News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :65 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 20, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పొలిటికల్ హీట్..

## ఒకే రోజు రేవంత్, కేసీఆర్ సభలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పొలిటికల్ గా రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఏప్రిల్ 20న జిల్లాలో ఒకే రోజు పర్యటించనుండటంతో పొలిటికల్ హీట్ మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను పరిశీలించి కాటారం బహిరంగ సభలో పాల్గొనుండగా.... జగిత్యాలలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొంటారు. ఇదే సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరనున్నారు. ఏప్రిల్ 20న మధ్యాహ్నం జిల్లాకు చేరుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి.. తొలుత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆలయ పునర్నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం చేపట్టబోయే పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీఎం రేవంత్ మేడిగడ్డకు చేరుకుంటారు. గత కొంతకాలంగా చర్చనీయాంశమైన మేడిగడ్డ డ్యామ్ సైట్‌ను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. డ్యామ్ భద్రత, ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో స్థితిగతులను అంచనా వేస్తారు. మేడిగడ్డ పరిశీలన ముగిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నేరుగా కాటారం చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. ఈ సభ వేదికగానే రాష్ట్రవ్యాప్తంగా
ఉన్న రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా రెండో విడత నిధులను బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ..

# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

### గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
### విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రధాన చర్చ
### డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్
### గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్న సీఎం
### సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి



తెలంగాణలో విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది. ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం..

# కేంద్రం కుట్రలను తిప్పికొట్టాం




కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి దక్షిణాదికి అన్యాయం చేసే కుట్ర చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.ఆ కుట్రలను ఇండియా కూటమి పసిగట్టి తిప్పికొట్టిందన్నారు. ఆ బిల్లును వీగిపోయేలా చేసిన ఇండియా కూటమి పక్షాలకు అభినందనలు తెలిపారు పొంగులేటి. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు.. మంత్రి సీతక్కతో కలిసి మేడారం సమ్మక్కసారక్కను దర్శించుకున్న ఆయన.. మేడారం మాస్టర్ ప్లాన్ చివరి దశలో ఉన్న పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కొద్దిరోజుల క్రితం గద్దెల ప్రాంగణంలో స్థానిక పూజారి కుమారుడు యువిన్ కాలు విరగడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ఇప్పటికే బాలుడి తల్లికి దేవాదాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చామన్నారు. ఎంత ఖర్చు ఐనా పర్వాలేదు. కృత్రిమ కాలు పెట్టిస్తామని చెప్పారు పొంగులేటి.

**మహిళల మీద బీజేపీది కపట ప్రేమ: సీతక్క**

మంత్రి సీతక్క మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం మహిళల మీద కపటప్రేమ, నాటకాలు మొదలు పెట్టింది. మహిళల బిల్లు అని చెప్పి డీ లిమిటేషన్ ద్వారా సౌత్ ఇండియాకు ప్రాధాన్యత తగ్గించే కుట్రలు చేస్తున్నారు .మహిళా బిల్లు పేరుతో జరుగుతున్న కొత్త కుట్రలివి. దక్షిణాది రాష్ట్రాల ప్రమేయం లేకుండానే దేశాన్ని పాలించేందుకు ఈ తరహా కుట్రలకు తెరలేపారు . బిజెపి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత ఉందా.. మహిళలకు సభ్యత్వం ఉందా.. ముందు మీ చిత్తశుద్ధిని నిరూపించుకొండి. బిజెపి పుట్టినప్పటి నుంచి ఒక్కసారైనా మహిళను జాతీయ అధ్యక్షురాలిని చేశారా... మహిళలను గౌరవించి ప్రోత్సహించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్. బెంగాల్, తమిళనాడులో మహిళా ఓట్ల కోసమే బీజేపీ ఈ డ్రామా. జనగణన లెక్కలు తేలకుండా ఎలా డీ లిమిటేషన్ చేస్తారు అని సీతక్క ప్రశ్నించారు.

# కేంద్రం ప్రకటనలకే పరిమితం



: రాష్ట్రంలో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి ఈ సీజన్‌లో కేంద్రం ముందుకు రావాలని, శనగ, పొద్దుతిరుగుడు పంటలపై ఉన్న 25శాతం పరిమితిని ఎత్తివేసి, పూర్తిగా కొనుగోలు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ పంటలకు మద్దతు ధర ప్రకటించడం, ప్రతి సంవత్సరం పెంచడం వరకే కేంద్రం పరిమితమైందని, వాస్తవ కొనుగోళ్ల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. మద్ధతు ధరకు మార్కెట్ ధరకు భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు కూడా పంటల కొనుగోళ్లకు రాష్ట్రాలకు మద్ధతు ఇవ్వకపోవడం ఏ రకంగా రైతులు అర్థం చేసుకోవాలన్నారు. అధికంగా వరి ఉత్పత్తి అయినప్పటికీ, ధాన్యం సేకరణను ప్రతి సంవత్సరం తగ్గించడం, దొడ్డు బియ్యం సేకరణ విషయంలో మాట మార్చడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. సోయాబీన్, చిక్కుడు, వేరుశనగ, పెసలు, పొద్దుతిరుగుడు వంటి పంటల ఉత్పత్తిలో కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రం పరిమితులు విధించడంతో మిగిలిన పంటను మద్ధతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాల్సి వస్తోందని, దీంతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతోందన్నారు.

మొక్కజొన్న పంట విషయంలో కూడా కేంద్రం కేవలం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. పరిమితులకు మించిన పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడంతో పాటు మొక్కజొన్న పంటను కూడా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని చెప్పారు. ఇందుకోసం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంట సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం, కనీసం యాసంగి సీజన్‌లో అయినా కేంద్రం కొనుగోళ్లలో అనుమతులు ఇస్తుందని ఆశించినప్పటికీ, ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. ఇప్పటికే 200కి పైగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 1,20,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు చెప్పారు. ధాన్యం కొనగోళ్లకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా తగ్గిస్తున్న లెవి అడ్డంకిగా మారుతుందని, పత్తి విషయంలో కొత్త పద్ధతి తీసుకురావాలి అని చూస్తుంది అని, వీటిని కూడా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందన్నారు. మొక్కజొన్న పంటను నాఫెడ్ ద్వారా కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలని, శనగ, పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లపై ఉన్న 25 శాతం పరిమితిని ఎత్తివేసి, పూర్తిగా కొనుగోలు చేయాలని పలుమార్లు కోరిన కేంద్రానికి స్పందన లేకపోవడం బాధకరమన్నారు.

# హైదరాబాదులో ఈదురుగాలులు, వడగళ్ల వాన బీభత్సం



హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్–మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు.గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.
ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# భీముడు.. హనుమంతుడు.. మోడీ.. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** తన వాదనను బలంగా.. అందరికి ఇట్టే అర్థమయ్యేలా చెప్పే విషయంలో తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని టాలెంట్ ఉన్న ముఖ్యనేతలు పలువురు ఉన్నారు. వారిలో కేసీఆర్.. రేవంత్.. కేటీఆర్.. హరీశ్ రావులు కనిపిస్తారు. ఈ విషయంలో ఏపీకి చెందిన కీలకనేతల్లో ఆ టాలెంట్ తక్కువనే చెప్పాలి. తాజాగా రాజ్యాంగ 131వ సవరణ బిల్లు వీగిన నేపథ్యంలో.. ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిందే. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు వీగిపోవటం.. మహిళా బిల్లు పాస్ కాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్న ప్రచారం జోరుగా సాగుతున్న వేళ.. ఆ వాదనను ఖండిస్తూ.. రేవంత్ తనదైన శైలిలో సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు.

తమ మీద తప్పుడు ప్రచారం చేస్తున్న బీజేపీపై విమర్శలు చేసే క్రమంలో ప్రధాని మోడీని ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ చెప్పిన పిట్టకథ కాస్త ఆసక్తికరంగా మారింది. తనకు తిరుగు లేదన్నట్లుగా వ్యవహరించే మోడీ అహంకారానికి తాజాగా దెబ్బ పడిందన్న అర్థం వచ్చేలా మాట్లాడటం వరకు ఓకే.ఈ సందర్భంగా మహాభారతంలోని ఒక ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. మోడీ అహంకారం ఎంతలా ఉంటుందో చెబుతూనే.. అదే సమయంలో దానికి దెబ్బ పడిందన్న అర్థాన్ని చెప్పిన వైనం ఆసక్తికరంగా మారింది. ఇంతకూ సీఎం రేవంత్ ఏం అన్నారన్నది ఆయన మాటల్లోనే చూస్తే..“మహాభారతంలో భీమసేనుడు కూడా గొప్ప యోధున్ని అన్న అహంకారంతో విర్రవీగితే ఓ వృద్ధుడి రూపంలో వచ్చిన హనుమంతుడు బుద్ధి



చెప్పి.. అహంకారాన్ని తొలగించారు. ప్రధాని మోదీ అహంకారం కూడా లోక్‌సభలో ప్రజల ముందు ఓడిపోయింది” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యపై మీడియా ప్రతినిధి ఒకరు సీఎం రేవంత్ ను ప్రశ్నిస్తూ.. “మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ వ్యతిరేకమని మోదీ ప్రచారం చేస్తారు కదా?” అని అడగ్గా.. మహాభారతంలో శకునికి ఏమైందో చూశారు కదా అని రేవంత్ వ్యాఖ్యానించటం గమనార్హం.మొత్తంగా చూస్తే.. మోడీని భీమసేనుడితో పోల్చటం.. తాను బలవంతుడ్ని అంటూ అహంకారంతో విర్రవీగిన వేళ.. ఎదురుదెబ్బలు హనుమంతుడి రూపంలో ఎదురవుతాయన్న పోలిక కొంతమేర సూట్ అవుతుందనే చెప్పాలి. అయితే.. ఇదంతా ప్రజల నుంచి వచ్చిందనే కన్నా.. విపక్షపార్టీలు ఈ విషయంలో తగ్గేదేలే.. అన్నట్లుగా వ్యవహరించటంతోనే అన్నది మర్చిపోకూడదు. విపక్షాలు కోరినట్లుగా బిల్లులో మార్పులు చేసేందుకు..దేశంలోని రాష్ట్రాల్లో సీట్ల పెంపుపై ఒక జాబితా ఇవ్వాలని కోరుతూనే.. మళ్లీ విషయాన్ని పక్కన పెట్టేయటం.. తాము అడిగినట్లే.. రాష్ట్రాల్లో ఎన్నేసి సీట్లు పెరుగుతాయన్న దానిపై పదిహేను నిమిషాల్లో సభ ముందుకు పెడతామని అమిత్ షా స్వయంగా చెప్పినప్పటికి.. విషయాన్ని పక్కకు తీసుకెళ్లేలా చేసి.. అమిత్ చెప్పిన లిస్టు రెఢీ కాకుండా ఉండేలా చేయటంలో విపక్షాలు సూపర్ సక్ అయ్యాయని చెప్పాలి. ఏమైనా.. టైమ్లీగా పురాణాల్లోని క్యారెక్టర్లను తెర మీదకు తీసుకొచ్చి పిట్టకథలతో అత్యుత్తమ స్థాయి వారికి చేరువయ్యేలా సీఎం రేవంత్ టాలెంట్ ఉందని చెప్పక తప్పదు.

# బ్యాంకు అధికారులే సూత్రధారులు: రూ.150 కోట్ల భారీ సైబర్ నెట్‌వర్క్ గుట్టురట్టు!

**హైదరాబాద్** : దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న ఒక భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. సామాన్యుల సొమ్ముకు రక్షణగా ఉండాల్సిన బ్యాంకు అధికారులే నేరగాళ్లతో చేతులు కలిపి ఈ భారీ స్కామ్‌కు తెరలేపడం విస్మయానికి గురిచేస్తోంది. సుమారు రూ.150 కోట్ల మేర జరిగిన ఈ మోసాలకు సంబంధించి దేశవ్యాప్తంగా 850 కేసులతో సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సాధారణంగా సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానంతో మోసాలకు పాల్పడుతుంటారు. కానీ, ఇక్కడ బ్యాంకు అధికారులే నేరగాళ్లతో కుమ్మక్కయ్యారు. సైబర్ నేరాల ద్వారా సంపాదించిన డబ్బును దారి మళ్లించేందుకు బ్యాంకు అధికారులు నేరగాళ్లకు 'మ్యూల్ అకౌంట్లు' (వీబశ్రీవ ూఎఎశీబఅం) అందించారు. కేవైసీ (ఖజ) నిబంధనలను పక్కన పెట్టి, నకిలీ పత్రాలతో లేదా అమాయకుల పేరుతో ఖాతాలు తెరిచి నేరగాళ్లకు సహకరించారు.

**వందల కోట్లలో లావాదేవీలు..**

పోలీసుల ప్రాథమిక విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెట్‌వర్క్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.150 కోట్లు చేతులు మారాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నమోదైన దాదాపు 850 సైబర్ కేసుల్లో ఈ అకౌంట్లనే వాడినట్లు టెక్నికల్ అనాలిసిస్‌లో తేలింది. ఒక్కో అకౌంట్ తెరిచినందుకు మరియు లావాదేవీలు సజావుగా సాగేలా చూసినందుకు బ్యాంకు అధికారులు నేరగాళ్ల నుంచి భారీ మొత్తంలో కమీషన్లు తీసుకున్నట్లు సమాచారం. ఈ



ముఠా అరెస్టుతో మరిన్ని కీలక విషయాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. “బ్యాంకు సిబ్బంది సహకారం లేకుండా ఇంత పెద్ద ఎత్తున మ్యూల్ అకౌంట్లు నడపడం అసాధ్యం. అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటాం,” అని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ప్రజలు తమ బ్యాంక్ ఖాతా వివరాలను, ఓటీపీలను ఎవరికీ తెలపవద్దని, అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# మండుటెండలో పలకరించిన వరుణుడు: పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన



**హైదరాబాద్** ఎండవేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వరుణుడు ఉపశమనం కలిగించాడు. ఆదివారం సాయంత్రం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆకస్మికంగా వర్షం కురిసింది. కొన్నిచోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడగా, మరికొన్ని చోట్ల వడగండ్లు కురిశాయి. ముఖ్యంగా హైదరాబాద్ మహా నగరంలోని వివిధ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది.

ఎల్బీనగర్‌తో పాటు మీర్‌పేట్, కర్మాన్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మూసాపేట్, బాలానగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల వర్షంతో పాటు వడగండ్లు (ఝఅశ్రీర్‌శీఅవం) పడటంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. చిన్నాపెద్దా తేడా లేకుండా వడగండ్లను ఏరుకుంటూ జనం సందడి చేశారు.

**ట్రాఫిక్ జామ్.. ఉపశమనం..**

అకస్మాత్తుగా కురిసిన వర్షం వల్ల ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కూకట్‌పల్లి, ఎల్బీనగర్ ప్రధాన రోడ్లపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. అయితే, గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఒక్కసారిగా వాతావరణాన్ని చల్లబరచడంతో ఎంతో ఊరటనిచ్చింది. రానున్న కొద్ది గంటల్లో నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

# రేవంత్ సీఎం కావడానికి అవే కారణం: బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదులపై ముఖ్యమంత్రి అయ్యారని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ విమర్శించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తానని రేవంత్ రెడ్డి మాట తప్పారు. నెలలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. తులం బంగారం, స్కూటీల పేరుతో ఆశలు రేపి మహిళలను నిలువునా ముంచారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ఇప్పుడు చేస్తున్న పాలనకు అసలు పొంతన లేదు. మహిళా బిల్లును అడ్డుకోవాలని చూస్తూ రేవంత్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటరీ నియోజకవర్గాల విభజనపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని బండి సంజయ్ ఆరోపించారు.

**కేసీఆర్ తరహాలోనే రేవంత్ పాలన..**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన మోసాలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ పునరావృతమవుతున్నాయని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ ఏ విధంగా అయితే అబద్ధాలు, మోసాలతో తెలంగాణను పాలించారో, రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడుస్తున్నారు. పేరు మారింది కానీ, ప్రజలను వంచించే తీరు మాత్రం మారలేదు. అబద్ధాలతో ఎంతో కాలం నెట్టుకు రాలేరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు మాని, మహిళలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్‌ను 2024లో ఎందుకు అమలు చేయలేదు:



మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని 2023లోనే అన్ని పార్టీల సమ్మతితో బిల్లు ఆమోదం పొందిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ 2023 లోనే అన్ని రాజకీయ పార్టీల అనుమతితో మహిళా బిల్లు ఆమోదం పొందితే ఆనాడే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన బీజేపీ ప్రభుత్వం 'జనగణన' 'డిలిమిటేషన్' పేర్లతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముసుగుగా పెట్టుకుని, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయ లాభాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధికి తోడ్పడిన సౌత్ రాష్ట్రాలను శిక్షించేలా డిలిమిటేషన్ చేయడం సరికాదన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలి**

దేశ జీడీపీలో గణనీయమైన వాటా ఇస్తున్న దక్షిణాదిని కేంద్రం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ శక్తులు బీజేపీకి లొంగిపోతూ దక్షిణాది ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో పార్టీలు అతీతంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “డిలిమిటేషన్ పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలి. రాజ్యాంగాన్ని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవాలి” అని కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై ఏ కేసు పెట్టాలి? కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే సంచలన వ్యాఖ్యలు



గ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే విమర్శించారు. హామీలు ఇచ్చి ప్రజలతో ఓట్లు వేయించుకుని ఆ తర్వాత ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను పిక్ పాకెటింగ్ చేస్తున్నారని ఇలా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఏ కేసు పెట్టాలని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆమె లోక్?సభలో రాహుల్ గాంధీ తీరు సరిగా లేదన్నారు. మహిళా రిజర్వేషన్స్, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోతే ఇండియా కూటమి సంబరాలు చేసుకున్నారంటే మీ ఉద్దేశం ఈ దేశాన్ని ఉత్తర, దక్షిణ భారత దేశంగా విచ్ఛిన్నం చేయడమేనని ధ్వజమెత్తారు.

**తేజస్వీ వ్యాఖ్యలపై..**

తనకు మరో గంట అవకాశం ఇస్తే ప్రతి రాష్ట్రానికి అదనంగా 50 సీట్లు అదనంగా కేటాయిస్తూ బిల్లును తీసుకువస్తానని సభలోనే అమిత్ షా కోరినా విపక్షాలు ఎందుకు అంగీకరించలేదని నిలదీశారు. జనాభా లెక్కలతో బాటు కులగణన చేస్తున్నామని ఈ లెక్కలన్ని 2031 వరకు సమగ్రంగా వస్తాయన్నారు. 2029 ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు, దక్షిణ భారత దేశంలో లోక్ సభ సీట్లు పెంచాలనే ఉద్దేశంతో మోడీ ఈ బిల్లును తీసుకు వచ్చారన్నారు. తేజస్వి వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే క్షమించాలన్నారు. అవమానించే ఉద్దేశంతో తేజస్వి ఆ వ్యాఖ్యలు చేయలేదు.

## మహిళలకు కాంగ్రెస్ MP కీలక విజ్ఞప్తి

: మహిళా రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును, చేస్తున్న దుష్ప్రచారాన్ని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ గానీ, ఇండియా కూటమి గానీ మహిళా రిజర్వేషన్లకు ఎన్నడూ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోడీ నిన్న మహిళల గురించి మాట్లాడిన మాటలపై స్పందిస్తూ చామల ఘాటు వ్యాఖ్యలు చేశారు. “తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడం కోసమే గతంలో 16, 17, 18 తేదీల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు 2023లోనే ఆమోదం పొందినా, 2024 ఎన్నికల తర్వాత కూడా వాటిని ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి,” అని ఆయన డిమాండ్ చేశారు.

**రిజర్వేషన్లకు మద్దతు..**

మహిళా రిజర్వేషన్ల అమలులో కేంద్రం పెట్టిన షరతులపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 2027 జనగణన తర్వాతే రిజర్వేషన్లు అమలు చేస్తామని మోడీ, అమిత్ షా చెప్పారు. కానీ 33 శాతం రిజర్వేషన్లను ఇప్పుడే అమలు చేసినా మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. మేము మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు, కేవలం అశాస్త్రీయమైన డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) కు మాత్రమే వ్యతిరేకం. తమకు నచ్చినట్లు ఓట్లను తొలగించి, సీట్లను మార్చుకుని ఎప్పటికీ అధికారంలో ఉండాలని బీజేపీ భావిస్తోంది. డీలిమిటేషన్ విషయంలో గత ప్రభుత్వాల విధానాలను గుర్తు చేస్తూ చామల కీలక సూచనలు చేశారు. డీలిమిటేషన్ చేయాలంటే అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలి. గతంలో ఇందిరాగాంధీ, వాజ్ పాయ్ అనుసరించిన విధానాలనే అమలు చేయాలి. ఉత్తర భారతానికి, దక్షిణ భారతానికి మధ్య సీట్ల విషయంలో అంతరం రాకుండా చూడాలని సూచించారు.

**తెలంగాణ మహిళలకు విజ్ఞప్తి..**


బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని మహిళలు నమ్మవద్దు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షమే ఉంటుంది.

## వనపర్తి జిల్లా పాన్గల్ మండలం అన్నారం గ్రామంలోమరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ మహమ్మద్ వహీద్.



జఖ న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్సరిగ్గా ఒక నెల క్రితం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ లోన్ల అవగాహన కార్యక్రమంలో యువకులకు ఆర్థిక భరోసానిస్తానని చెప్పి ప్రకటించిన సర్పంచ్ మహమ్మద్ వహీద్‌లి అంతేగాక సర్పంచ్ ఎన్నికల ముందు ఎన్నికల హామీల భాగంగా యువకులకు లోన్లు ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని చెప్పడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటివరకు ఇద్దరికీ లోన్ అప్లై చేయడం జరిగింది.
అందులో మొదటి వ్యక్తిగా తోకల భాస్కర్ కి నిన్న లోన్ శాంక్షన్ అయి ఆటో కొనుగోలు చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్
మొహమ్మద్ వహీద్ భాస్కర్ కి శుభాకాంక్షలు తెలియచేస్తు,
భవిష్యత్తులో యువకులందరికీ ఎన్నికల హామీలో భాగంగా అన్నారం గ్రామంలో కనీసం పదిమందికి లోన్లు ఇప్పిస్తానని చెప్పి ప్రకటించినటువంటి సందర్భంగా మొదటి వ్యక్తిది పూర్తయింది, రెండో వ్యక్తికి మరో 10 లక్షల లోను ప్రక్రియ పూర్తయి సాంక్షన్ కి రెడీగా ఉందిఅ తర్వాత మిగిలిన 8 మంది ఎవరికైతే ఆసక్తి ఉందో వారికి ఇప్పిస్తానని తెలియజేస్తున్నా

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా వాసిరెడ్డి సాంబశివరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరు ఆ కుటుంబం, ఆ ఇంటి నుండి రెండు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు. అందుకు మరొక అడుగు ముందుకు వేస్తూ మూడో తరం నాయకుడు వాసిరెడ్డి సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడానికి ముందుకు వచ్చాడు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన జిల్లా కమిటీలో సాంబశివరావు నీ జిల్లా కార్యదర్శిగా ప్రకటించింది.
ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీకి పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపాడు. వాసిరెడ్డి నియమకం పట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వాసిరెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు....

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చేగుంటలో



ఏప్రిల్ 19 (సీ కే న్యూస్) చేగుంటచేగుంట మండల కేంద్రంలో గాంధీ స్టార్చ్ వద్ద దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చేగుంట కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య అత్యంత ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.
అనంతరం గాంధీ కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంగళరావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ.శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మండలంలో అన్ని గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి, ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. చేగుంట మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత దుబ్బాక నియోజకవర్గ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, డైరెక్టర్లు ముజామిల్, స్టాలిన్, ఆంజనేయులు, కశబోయిన శ్రీనివాస్, లక్ష్మి, ఉప్ప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, నాయకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19,జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మరియు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు.
భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు.
ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు.
కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.
రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు.
రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.
వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

**జిల్లా కలెక్టర్ అంకిత్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.
ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## గిరిజన ప్రాంతాలకు వైద్య సేవల్లో నూతన దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు





**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్య పీజీ కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19,రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేయడానికి తీసుకున్న కీలక నిర్ణయంగా, రాష్ట్రంలో తొలిసారిగా స్టాండ్ అలోన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సులు ఏరియా ఆసుపత్రుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, కింగ్ కోటి, పటాన్‌చెరు ఆసుపత్రులతో పాటు గిరిజన ప్రాంతాల్లోని ఎంతో కీలకమైన భద్రాచలం ఏరియా ఆసుపత్రి కూడా ఎంపిక కావడం విశేషం.
భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాలలో ప్రతి విభాగానికి 04 చొప్పున పీజీ సీట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించబడింది.
ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఈరోజు డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డి ఎం ఈ) కార్యాలయానికి పిలిపించి, సంబంధిత ఆసుపత్రికి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి చేశారు . నేడు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) రిజిస్ట్రేషన్ కు సంబంధించిన చర్యలు పూర్తిచేయబడగా, దరఖాస్తును సోమవారం సమర్పించనున్నారు.
ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తూ, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పీజీ కోర్సులు ప్రారంభించేందుకు విశేష కృషి చేస్తున్నదని,ఇది భద్రాచలం పరిసర గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు మరియు వైద్య విద్యలో ఒక పెద్ద ముందడుగుగా నిలుస్తుంది అని స్పెషలిస్ట్ వైద్యులు , అత్యాధునిక వైద్య సదుపాయాలు, పరికరాలు, నూతన సేవల లభ్యత పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి అని డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు తెలిపారు

## వనపర్తి జిల్లాపాన్ గల్ మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి జూపల్లి.

సీ కే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

**కేజీబీవీ పాఠశాల లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఇక నుంచి వివాహం అయినా తర్వాత నెల రోజుల లోపు కల్యాణలక్ష్మి ఫైల్స్ క్లియర్ చేయాలనీ అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం
పాన్ గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో నాబార్డు నిధుల నుంచి 42 లక్షల రూపాయల నిధులతో మౌలిక వసతుల కల్పనకై అదనపు తరగతి గదుల నిర్మాణానికి లిమంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేసారు. విద్యార్థులు ఆహ్లాధకరమైన వాతావరణం లో చదువుకోవాలని ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని మంత్రి జూపల్లి విద్యార్ధినులకు సూచించార
అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 39 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి అందించారు.ఇక నుంచి వివాహం జరిగిన నెల రోజుల లోపే కల్యాణలక్ష్మి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా క్లియర్ చేయాలని లబ్దిదారులను అనవసరంగా కార్యాలయల చుట్టూ తిప్పవద్దని అధికారులకు సూచించారు
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ పాన్గల్ సర్పంచ్ నాగలక్ష్మి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## "చిన్నారుల ఆరోగ్య రక్షణలో ముందంజ"

- జడ్జి శివ నాయక్ కట్టుదిట్టమైన చర్యలు...
- శిశు మందిరం పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...
- వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యానికి ఇక బ్రేక్...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19, చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, భద్రాచలం వారు "శిశు మందిరం "పరిసరాల్లో పెరుగుతున్న అస్వచ్ఛతపై మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ , భద్రాచలం జడ్జి శివ నాయక్ స్పందించారు. శిశు మందిరం సమీపంలో ఉన్న పండ్ల దుకాణాల వద్ద పేరుకుపోతున్న వ్యర్థాలు చిన్నపిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాయని గుర్తించి, స్వయం గా పరిస్థితిని సమీక్షించారు. చిన్నారులు శ్వాసించే గాలిలోనే దుర్వాసన కలగడం, వ్యాధులు వ్యాపించే అవకాశాలు పెరగడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత దుకాణ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పండ్ల వ్యర్థాలను రోజువారీగా తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.
"చిన్నారుల ఆరోగ్యం కంటే ముఖ్యం మరేదీ లేదు. బాధ్యతారాహిత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు," అని జడ్జి శివ నాయక్ స్పష్టం చేశారు. సూచనలు పాటించని యజమానులపై గ్రామ పంచాయతీ సహకారంతో నిరంతర తనిఖీలు నిర్వహించి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజం లో పరిశుభ్రత, ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో జడ్జి శివ నాయక్ పాత్ర ప్రశంసనీయం. చిన్నారుల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న నిబద్ధత స్థానిక ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ కూడా ముందుండగలదని ఆయన చర్యలు మరోసారి చాటి చెబుతున్నాయి.
ఈ కార్యక్రమం ద్వారా శిశు మందిరం పరిసరాల్లో శుభ్రత పెరగడంతో పాటు, వ్యాపార వర్గాల్లో బాధ్యతా భావం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ం

## ముత్యం రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిక్షమయ్య గౌడ్



సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్
ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందరూ.వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ సీనియర్ నాయకుడు కోరే బిక్షపతి మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి నిమ్మారెడ్డి వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రతాపరెడ్డి నరేందర్ రెడ్డి నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి మంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా: బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ ) డైరీ ఆవిష్కరణ

**సికే న్యూస్ ప్రతినిధి ఉప్పల్ :** జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చునని సూచించారు. ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్, క్లబ్ ప్రధాన సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తానున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, తెలంగాణా హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ చైర్పర్సన్ డా శ్రీవాణి చౌదరి, లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్ గంధం నాగేశ్వరరావు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆకారపు అరుణ్ పటేల్ నెర్ధం భాస్కర్‌గౌడ్ కోల రవికుమార్‌గౌడ్ ఎండి. రఫిక్ కంది శ్రవణ్ కుమార్ జలీల్‌పాషా గుడి మధుసూదన్‌రెడ్డి మేకల మధుసూదన్‌రెడ్డి పిట్టల నరేష్ తెలంగాణ సంపత్ నాగరాజు చల్ల వీరారెడ్డి మార్నేని ఫణీంద్ర గోనె శ్రీకాంత్ ముదిరాజ్ పూజల ప్రభాకర్ కొంపల్లి రవీందర్ ఈరెల్లి రవీందర్‌రెడ్డి పల్లె నర్సింగ్‌రావు సకినాల ప్రసాద్ మేకల దయాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్ సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా సంయుక్త కార్యదర్శి వెంకట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కీర్తి శ్రీనివాస్ ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు ఆనంద నరసింహారెడ్డి పంబిళ్ల కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కీర్తి సంతోష్ రాజ్ పయ్యావుల సంతోష్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ రేసులో అడపా అనిల్ చౌదరి ?

**ఎమ్మెల్యే రాగమయికి అత్యంత సన్నిహితుడు..**

**దయానంద్ కి ముఖ్య అనుచరుడిగా బరిలోకి**



**తల్లాడ / ఏప్రిల్ / 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ:-నూతనకల్ లో జన్మించి చిన్న వయస్సు నుండే ప్రజలకు సేవ చేయాలని తపన ఎంతో ఉండేది,సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయికి అత్యంత సన్నిహితుడు, దయానంద్ కు ముఖ్య అనుచరుడి గా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గురువుకు తగ్గ శిష్యుడుగా ప్రజల్లో మమేకమై అందరిలో ఒకడిగా ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుతు బ్లడ్ డొనేషన్ క్యాంపులు,ఉచిత వైద్య శిబిరాలు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు.మట్టా ఆశా హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట ఎంతో మందికి సహాయం చేస్తూ తన బిజినెస్ చూసుకుంటూ మండల స్థాయి నుండి జిల్లా యువజన నాయకుల వరకు ఎదిగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న అతని నీ ప్రజలు జడ్పీటీసీ గా చూడాలని తల్లాడ మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్







**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**పోతిరెడ్డిపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచి నాగుల సత్యనారాయణ యాదవ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు మరియు మహిళా సంఘాలు పాల్గొనడం జరిగింది నాగుల సత్యనారాయణ యాదవ్ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్ లో హామీ ఇవ్వడం జరిగినది హామీని మీ అందరి సహకారంతో నెరవేర్చినందుకు నాకు సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది ఈ కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలోని మన మహిళా సంఘాలకు కొనుగోలు మరియు కేంద్రం బాధ్యత వారికి ఒప్పజెప్పడం జరిగింది ఈ కొనుగోలు కేంద్రం మన గ్రామానికి వచ్చిన సందర్భంగా రైతులు చాలా ఆనందంతో హర్షించదగ్గ విషయమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత మరియు వార్డు మెంబర్లు మరియు రైతులు మహిళా సంఘాలు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది

ఇట్లు

నాగుల సత్యనారాయణ యాదవ్

సర్పంచ్

పోతిరెడ్డిపల్లి

# బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం..





**రంగారెడ్డి జిల్లా, సికే న్యూస్ ప్రతినిధి** అక్షయ తృతీయ సందర్భంగా ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ కాలనీలో బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల భవిష్యత్తును కాపాడేందుకు బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందరయ్య నగర్, లక్ష్మీ నగర్ కాలనీలను బాల్యవివాహ రహిత, బాల కార్మిక రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరిత, పోలీస్ అధికారులు నరేష్, ఆర్‌పి జ్యోతి, మహిళా సంఘాల సభ్యులు, ఇరు కాలనీల పెద్దలు, కాలనీ అధ్యక్షుడు బోడియ నాయక్, కమిటీ సభ్యులు గొబ్బూరి కృష్ణారాజు, నాయుడు, రాకేష్ నాయక్, రాజు గౌడ్, రాణెమ్మ, ఆశ్రిత బృందానికి చెందిన పర్వతాలు, మాధవి, పద్మ, వీరబాబు, పవిత్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం



- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్డబ్ల్యూఎఫ్ నిర్ణయం
- కార్మిక యూనియన్లు, ప్రజాసంఘాల మద్దతు కూడగడుతున్న టిఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్

**భద్రాద్రి కొత్తగూడెం సికే న్యూస్ ప్రతినిధి :**ఆర్టీసీ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మికులకు చైతన్యం కల్పించి, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం అవ్వాలని కొత్తగూడెం యుటిఎఫ్ భవన్లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆర్టీసీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహ రావు, ఆర్టీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రీజియన్ నాయకులు యాస నాగేశ్వరరావు, మాట్లాడుతూ ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతులకు వెళ్ళనీయకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉండే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రతి కార్మికునీ యొక్క ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని సమ్మెకు సిద్ధం అయ్యేలా కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి నిర్ణయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సాచివేత ధోరణి సరైంది కాదన్నారు. వేతన సవరణ చేయాలన్నారు . ఆర్టీసీలో నూతన ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల ప్రాధాన్యత గుర్తిస్తామని చెప్పిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం మరచిందన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా వారంతట వారే ఉద్యోగాన్ని వదిలి వెళ్లేలా ఆత్మహత్య సదృశ్యంల చిత్రీకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని వారు అన్నారు. ఆర్టీసీ సంస్థలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్డబ్ల్యుఎఫ్ నాయకత్వంలో దశలవారి ఆందోళన పోరాటలను నిర్వహిస్తున్నమని తెలిపారు . ఈ క్రమంలోనే ప్రధాన పోరాటాలు కొనసాగిస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంఘ నాయకత్వానికి తెలియజేయకుండా, సంప్రదింపులు చేయకుండా సమ్మె నోటీసులు ఇచ్చిన కొన్ని కార్మిక సంఘాల నాయకత్వం వైఖరి సరైనది కాదని అన్నారు . ఐక్య పోరాటాలకు వేదికగా ఎస్డబ్ల్యూఎఫ్ సిఐటియు నాయకత్వంలో గత అనేక సమ్మెల విజయవంతం అయ్యాయని సదరు కార్మిక సంఘాల కు గుర్తు చేశారు. సమ్మె చేయాలని పిలుపు ఇచ్చిన ఆర్టీసీ కార్మిక సంఘాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సమ్మె విజయవంతం కోసం ఎస్ డబ్ల్యూఎఫ్ సిఐటియు కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి ఎస్డబ్ల్యూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. టియుసిఐ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ ముందు ఆర్టీసీలో ఉన్న కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఉండాలని అలా కలుపుకొని జేఏసీగా ఏర్పడాలని సూచించారు గత చరిత్రను పరిశీలించినప్పుడు కార్మిక సంఘాల ఐక్యంగా లేకుండా విజయాలు సాధించ లేదన్నారు. ఆర్టీసీ కార్మికులు చేసే పోరాటాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక సంఘాలను పిలిచి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని అన్నారు ఆర్టీసీ కార్మికులు చేసే సమ్మెకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు . ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలుష్య నివారణ పేరుతో ఆర్టీసీలోకి ఎలక్ట్రికల్ బస్సులను తీసుకురావడం ద్వారా ఆర్టీసీను ప్రైవేటు పరం చేసే పెద్ద కుట్ర జరుగుతుందని అన్నారు ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా విధానంలో మార్పు తేవాలని అన్నారు. ఆర్టీసీ కార్మికులు చేసే ఏ పోరాడానికైనా మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్,, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ తదితరులు పాల్గొని ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు కార్మికులకు అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెకు ముందు నిలుస్తామని వారు పిలుపునిచ్చారు. సంపూర్ణ మద్దతు ప్రకటించారు . ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షులుగా ఎస్డబ్ల్యుఎఫ్ డిపో అధ్యక్షులు బి.ఎన్.రావు వ్యవహరించరు.ఈ కార్యక్రమంలో బి ఎన్ కుమార్, ఐ.వెంకటేశ్వర్లు,పి లక్ష్మణరావు, రాంబాబు, నరేష్, సతీష్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభత్వవిప్, శ్రీ బీర్ల ఐలయ్య గారిని, కలిసిన మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**సీఎం రేవంత్ రెడ్డి గారితో ఢిల్లీ కి వెళ్లి వచ్చిన సందర్భంగా బీర్ల ఐలయ్య గారిని ని హైదరాబాద్ లో వారి నివాసంలో కలవడం జరిగింది. యి సందర్భంగా ఎశ్రీఖ గారి తో యాస లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఆత్మకూర్ మండలం లోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకరావడం జరిగింది . దీనిపై స్పందించిన ఐలయ్య గారు అతి త్వరలోనే మండలం లోని ప్రధాన సమస్యలని జిల్లా ఇంచార్జి మంత్రి గారి తో, =ఒదీ మినిస్టర్ తో మాట్లాడి, సమస్య లని పరిష్కరిస్తానని హామీ యిచ్చారు. యి కార్యక్రమం లో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, నాయకులు దొంతరబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సహాయం అందించిన సూర్యోదయ కాలనీ వాసులు..

**13వేల నగదు, 25కిలోల బియ్యం అందజేత..**



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం ,సి కె న్యూస్** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం సూర్యోదయ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన నర్కుడు యాదమ్మ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందింది. నీరుపేద కుటుంబం కావడంతో ఇంట్లో పరిస్థితి అంతా బాగాలేదు, మృతురాలు నర్కుడు యాదమ్మ కుటుంబానికి సూర్యోదయ కాలనీకి చెందిన యువకులు తలకొన్ని రూపాయలు పోగుచేసి ఆదివారం 13వేల రూపాయలను, అలాగే బిఆర్ఎస్ నాయకులు మొలుగు సంజీవ తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యాన్ని మృతురాలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొలుగు సంజీవ, చిన్నెల్లి మహేష్, మొలుగు రవి, మొలుగు శ్రీనివాస్, కర్రే ఇబ్రహీం, కర్రే శంకర్, చిన్నెల్లి లింగస్వామి, కర్రే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.